## బాధితులకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం



**వెల్దండ, ఆగస్టు10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వైద్య ఖర్చులను, ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనందించడం హర్షదాయాకమని ఆయన అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఖాజాకు మంజూరైన రూ.20వేల చెక్కును టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ కుమార్ యాదవ్‌లతో కలిసి బాధితుడికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, ఎంపీటీసీ రాములు, వెంకటయ్య, సర్పంచ్‌లు రామకృష్ణ, కుమార్, పత్యానాయక్, అంజినాయక్, బక్యనాయక్, జిల్లా రైతు సభ్యులు నారాయణనాయక్, ఉప సర్పంచ్ నిరంజన్, నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

## వీఆర్ఎలపై చిన్న చూపు తగదు...

**-సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి...**



**వెల్దండ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో క్రీయాశీలకంగా వ్యవహరించే వీఆర్ఎలపై చిన్న చూపు తగదని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూడావత్ మోతిలాల్‌నాయక్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఎలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డితో కలిసి మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఎలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని గత నెల 25 నుంచి విధులు బహిష్కరించి వీఆర్ఎలు సమ్మె చేస్తున్న నేటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పిలుపులేకపోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ఒంటెద్దుపోకడ, అసంపూర్తి పాలనతో సబ్బండ వర్గాల ప్రజలతో పాటు అధికారులు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. వీఆర్ఎల జేఏసీలతో చర్చలు నిర్వహించి పరిష్కారం చూపాలని, లేని పక్షంలో వీఆర్ఎలకు తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, ఎర్ర శ్రీను, పుల్లయ్య, కొండల్, మధు, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## జీఓ 60 ప్రకారం రూ.15600 వేతనాలివ్వాలి

**మహబూబ్‌నగర్ టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులందరికీ జీఓ 60 ప్రకారం రూ.15600 వేతనాలివ్వాలని ఏఐటీయూసీ నాయకులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పీ.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే కార్మికులకు వేతనాలివ్వాలని, ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ఆస్పత్రి మేనేజ్మెంట్ సర్వీస్ నోటిఫికేషన్ నిబంధనలు అమలు చేయాలని, కార్మికుల వేతనాల్లో కోతలు విధించొద్దని, కాంట్రాక్టర్లతో ప్రభుత్వం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చెన్నయ్య, నర్సింహ్మా, మొగులయ్య, బాలకోటి, రంగయ్య, భీమయ్య, యాదయ్య, నైసన్, శ్రీశైలం, మహేష్, నరేష్, కృష్ణ, ఉమర్, దేవీ, మల్లమ్మ, సరోజ, లక్ష్మి, కవిత , వెంకటమ్మ పాల్గొన్నారు.



## విద్యార్థులకు మొక్కలు పంపిణీ

**మహబూబ్‌నగర్ టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక వాగ్దేవీ జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడంలో ముందుభాగాన ఉంటామని, విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. పర్యావరణ ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకై ఎంఆర్‌పీఎస్ నల్ల జెండాలతో నిరసన

**మహబూబ్‌నగర్ టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని నిరసిస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పట్ల బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతామని, పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని లేదంటే వర్గీకరణ సాధించే వరకు పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జంగయ్య, కార్తిక్, రాజు, వినోద్, బాల్‌రాజు, కొండయ్య, యాదయ్య, భరత్, శ్రీకాంత్ పాల్గొన్నారు. నిరసన అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.



## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులచే శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఈనెల 12న సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. శుక్రవారం ఉదయం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు సత్యసాయి, భక్తులచే భజన, అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీరామరక్ష పాల్గొన్న భక్తులందరికి వేద మంత్రాల మధ్య శ్రీరామ రక్షాబంధనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్వామివార్లకు నివేదించిన తీర్థ ప్రసాదాలతో పాటు, సామూహిక అన్నప్రసాద పంపిణీ కూడా ఉన్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రాఖీ పౌర్ణమి ఆప్షనల్ సెలవును కొనసాగించాలి : తపస్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఈనెల 12వ తేదీ రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆప్షనల్ సెలవును కొనసాగించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. కరుణాకర్‌గౌడ్, బి. సునిల్‌కుమార్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అందువల్ల ఆప్షనల్ సెలవును రద్దు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాఖీ పౌర్ణమి హిందూ సోదరులు మాత్రమే కాక కులమతాలకు అతీతంగా అందరిలో సోదర భావం పెంపొందించేదిగా దేశ వ్యాప్తంగానే కాక ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఎంతో ఘనంగా ఆత్మీయతతో జరుపుకుంటారని అలాంటి పండగ ఐచ్చిక సెలవు రద్దు చేయాలని అనుకోవడం భావ్యం కాదని కావున ఐచ్చిక సెలవులు కొనసాగించి ఐచ్చిక సెలవును తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 75వ వజ్రోత్సవ వన మహోత్సవం వేడుకలు

**ఉట్కూర్, ఆగస్టు10 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల కేంద్రంలో బుధవారం నిడుగుర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన వజ్రోత్సవ వన మహోత్సవం అందరిని ఆకట్టుకుంది. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో వజ్రోత్సవ వన మహోత్సవం వేడుకలు ఆలోచింపజేసేలా, ఆకట్టుకునేలా నిర్వహించారు. ప్రాణవాయువు ఇచ్చే మొక్కలు నాటి స్వాతంత్ర దినోత్సవ ఆశయాలకు అంకితం అవుదామని సందేశం ఇచ్చేలా విద్యార్థులు వృక్షాకారంలో మొక్కలు పెట్టి జాతీయపతాకం చేతబూనారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం ఒక మొక్క నాటాలని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 16న కవి సమ్మేళనం

**మహబూబ్‌నగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 16న సాయంత్రం 4 గం.లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వజ్రోత్సవ స్ఫూర్తి అనే అంశంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. కవులు వారి కవితలను వజ్రోత్సవ స్ఫూర్తి అంశంపై వినిపించాలని ఆయన కోరారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనదలచే జిల్లాకు చెందిన కవులు వారి కవితలను ఈనెల 14లోగా 8247301883 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు. అందువల్ల జిల్లాలోని కవులందరు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కవి సమ్మేళనానికి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరవుతారని ఆయన వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం వేడుకలు

**-వైభవంగా పీర్లఊరేగింపు**

**-ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకొన్న భక్తులు**

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో మొహర్రం వేడుకలు మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా ముగిశాయి. ప్రతిఏడాది మండలంలో మొహర్రం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ మొహర్రం వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాలలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గత నెల 31 ను ఒడి మొహర్రం వేడుకలు ప్రార ంభమయ్యాయి. మండలంలోని కౌకుంట్ల, గోపన్‌పల్లి, పెద్దరాజమూర్, చౌదర్‌పల్లి, జీన్గరాల, గద్దెగూడెం, డోకూర్ గ్రామాలలో మొహర్రం వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దాదాపు వారంరోజుల పాటు ఆయా గ్రామాలలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు అల్లె, బల్లె ఆడటంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను పీర్ల చావిడీల వద్ద నిర్వహించారు. దీంతో పీర్ల మజీదులు భక్తులతో కిటకిటలాయి. మొహర్రం వేడుకల ముగింపు రోజు పీర్ల ఊరేగింపులు నిర్వహించారు.



జీన్గరాలలో పీర్ల ఊరేగింపు



కౌకుంట్లలో వివిధ వెండీ ఆభరణాల అలంకరణలో పీర్లు

పీర్లు వచ్చే మార్గంలో ఆయా గ్రామాలలో భక్తులు రహదారిపై నిండుకుండ నీళ్ళు చల్లి స్వాగతం పలికారు. అనంతరం వాటికి వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలోని పీర్ల మజీదులను రకరకాల విద్యుత్‌బల్బులతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. పీర్లను వివిధ రకాల వెండీ ఆభరణాలతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మొక్కుబడి గల భక్తులు పీర్లకు దట్టీలు కప్పి ఫాతెహాలు ఇచ్చారు. దీంతో ప్రతి రోజి పీర్ల మసీదుల వద్ద సందడి కనిపిస్తుంది.

# వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదు..

**-నల్ల జెండాలతో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన**



తహసిల్దార్ వినతి పత్రం అంజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జడ్చర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఎంత మాత్రం తగదని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా జంగయ్య మాదిగ మాట్లాడుతూ 2014 ఎన్నికలలో బిజెపి పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసామని హామీ ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. అందులో భాగంగానే ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీరణ బిల్లు పెట్టాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలోని తెరాస, కాంగ్రెస్ పార్టీల ఎంపిలు ముందుకు ఈ అంశంపై మాట్లాడలేక పోతున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని స్థానిక తహసిల్దార్ లక్ష్మినారాయణకి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా కో కన్వీనర్ బచ్చళ్ల వినోద్‌కుమార్ మాదిగ, సీనియర్ నాయకులు పెరుమాళ్ల జంగయ్య, నంచారం యాదయ్య, నరిగే యాదయ్య, భీంరాజ్ మాదిగ, యాదయ్య మాదిగ, రవిమాదిగ, శివకుమార్, రమేష్, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ ఎస్‌కె ఖాజా

**పెంట్లవెల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు బుధవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని జటప్రోల్ గ్రామ సర్పంచ్ ఎస్కే ఖాజా ప్రారంభించారు. పెంట్లవెల్లి మండల పరిధిలోని జట ప్రోల్ గ్రామంలో మొక్కలను జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ ఇండ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని అలాగే మన గ్రామాన్ని కూడా హరితహారంలో భాగంగా మొక్కలు నాటి పరిశుభ్రంగా ఉంచుకుందామని గ్రామ సర్పంచ్ ఎస్‌కె ఖాజా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని అదేవిధంగా ప్రతి ఇంటిముందు మొక్కలు నాటాలని అంతేకాకుండా రోజు రోజుకు అంతరించిపోతున్న అటవి ప్రాంతాలను పరిరక్షించాలనే ఉద్దేశంతో సీఎం కెసిఆర్ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె, ప్రకృతి వనం ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామసర్పంచ్ ఖాజా అన్నారు. కార్యక్రమంలో జటప్రోల్ గ్రామ సర్పంచ్ ఎస్‌కె ఖాజా, ప్రతినిధులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న గ్రామ సర్పంచ్

# విఆర్ఎలకు పేస్కేల్, అర్హత కలిగిన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించాలి

**-ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు జెఎన్ దేవదానం**

**చిన్నచింతకుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎల సమ్మె 17వ రోజు సమ్మెలోల భాగంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు జెఎన్ దేవదానం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విఆర్ఎలు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని వారికి తక్షణమే వారి జీతాలు పెంచుతూ చదువున్న వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని అన్నారు. కనీసం 26 వేల వేతనం ఉండాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న దాదాపు 5 వేల 465 మంది విఆర్ఓలను 9, సెప్టెంబర్ 2020న ప్రభుత్వం తప్పించిందని విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందన్నారు. కాని ఇప్పటివరకు వారికి ఏ ప్రభుత్వ శాఖలో సర్దుబాటు చేయలేదన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి వెంకటేష్‌గౌడ్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎ. కొండన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి అడివన్న, ఎఐకెఎంఎస్ జిల్లా కమిటి సభ్యులు కోళ్ల అంజన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న జెఎన్ దేవదానం

# స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

**మహ్మదాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఫారెస్టులో, దేశాయిపల్లి క్రిమిటోరియంలో మహ్మదాబాద్ అటవిశాఖ అధికారి కార్యాలయంలో 75 సంవత్సరాలు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఛైర్మన్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటుకోవడమే కాకుండా ప్రతి వ్యక్తిలో జాతీయభావం పెంపొందించే విధంగా మండలంలోని ప్రత ఇంటిపై ఒక జాతీయ జెండాను ఎగురవేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, దేశాయిపల్లి సర్పంచ్ రఘుయాదవ్, ఫారెస్టు రేంజర్ ఫారెస్టు అధికారులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ డైరెక్టర్లు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.



వజ్రోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసిబి ఛైర్మన్

# ఫ్రీడం రన్ ను విజవంతం చేయాలి:వనపర్తి డీఎస్పీ ఆనంద్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 11న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఫ్రీడం రన్‌లో పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటి చెప్పాలని డీఎస్పీ ఆనంద్ రెడ్డి అన్నారు . బుధవారం జిల్లా పోలీస్ కార్యాలంలో మున్సిపల్ కౌన్సిలర్లతో డీఎస్పీ సమా వేశం నిర్వహించారు . ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 2కె ఫ్రీడం రన్ నిర్వహించాలని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఫ్రీడం రన్‌ను ఉదయం 6గంటలకు జిల్లా పాలి టెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్కు వరకు న్విహించడం జరుగుతుంది పాఠశాల, కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారు లు, ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లి నుండి దేవరకద్ర వరకు భారత స్వాతంత్రగౌరవ యాత్ర

**-టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి**



**దేవరకద్ర రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం భారత స్వాతంత్రగౌరవ యాత్ర నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. దేవరకద్రలో బుధవారం ఆయన విలేకరులకు ఈ విషయాన్ని తెలిపారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఈ యాత్ర లక్ష్మీపల్లిలో ఉదయం 9 గంటలకు నుండి ప్రారంభమై బస్వాయపల్లి, హజిలాపూర్, చౌదర్‌పల్లి మీదుగా దేవరకద్రకు చేరుకొంటుందన్నారు. స్వాతంత్రంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరియు ప్రజలకు అందించిన ఫలాలు, అభివృద్ధి, విద్యా, ఉద్యోగ రంగాలలో సాదించిన ఫలితాలను ప్రజలకు వివరించడానికి ప్రతి ఒక్కరు ఈ యాత్రలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఒబేదుల్లా కొత్వాల్, మధుసూధన్‌రెడ్డి, కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, సంజీవ్, వినోద్, సిరాజ్, అనిత పాల్గొంటారన్నారు. కావున ఆ యాత్ర విజయవంతానికి పార్టీ అనుబంద సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు.

## 16న బాలభవన్‌లో కవి సమ్మేళనం.. కలెక్టర్ శ్రీహర్ష

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా ఆగస్టు 16న సాయంత్రం 3 గం.లకు జోగులాంబ గద్వాల జిల్లా బాల భవన్‌లో కవి సమ్మేళనం, ముషాయిరాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు 75 వసంతాల స్వతంత్ర భారతం అనే అంశంపై కవితలు వినిపించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాకు చెందిన కవులు కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు ఈనెల 14వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు తమ వ్యక్తిగత వివరాలు, స్వీయ రచనలను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాల్సిందిగా కోరారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన సంజీవ్‌యాదవ్

**వెల్దండ, ఆగస్టు10, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని మహాత్మా గాంధీ తాండకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు దేవులా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లోవిశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ దేవులాను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంట కాదూరాంనాయక్ తదితరులు ఉన్నారు.



## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె ఫ్రీడం రన్

**ఉట్కూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలో బుధవారం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా నేడు ఉదయం 6.30 గం.లకు ఉట్కూర్ గ్రామ పంచాయతీ నుండి 2కె ఫ్రీడం రన్ ప్రారంభించడం జరుగుతుందని ఈ ఫ్రీడం రన్‌కు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సై తెలిపారు. మండల, గ్రామ పరిధిలోని ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు, మీడియా మిత్రులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ ఫ్రీడం రన్‌ను గ్రామ పంచాయతీ నుండి ప్రారంభమై ఉట్కూర్ చెక్‌పోస్టు వరకు కొనసాగుతుందని తెలిపారు.

## తిరుమల సన్నిధిలో బస్వాయపల్లి భజనమండలి సభ్యులు

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** తిరుమల, తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భజన చేసే అవకాశం దేవరకద్ర మండలం బస్వాయపల్లి గ్రామ భజన మండలి సభ్యులకు దక్కింది. తిరుపతిలో భజన చేయడానికి అక్కడి అధికారులు బస్వాయపల్లి గ్రామ భజన మండలి సభ్యులకు ఆహ్వానం పంపింది. దీంతో దాదాపు 15 మంది గ్రామ భజనమండలి సభ్యులు భజన చేయడానికి తిరుపతికి బుధవారం తరలి వెళ్ళారు. ఈ విధంగా తిరుపతిలో భజన చేసే అవకాశం రావడం ఓ అదృష్టంగా భావిస్తున్నామని బస్వాయపల్లి గ్రామ భజన మండలి సభ్యులు తెలిపారు.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**-జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య**

**జడ్చర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య పిలుపునిచ్చారు. భారతదేశం స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జెండాల పంపిణీ అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జ్యోతి, తహసిల్దార్ లక్ష్మినారాయణ, ఎంపిడిఓ ఉమాదేవి, మండల విద్యాధికారి మంజులదేవి, ఎంపిఓ జగదీష్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణీల్ చందర్, ముడా డైరెక్టర్ ఇంతియాజ్, పార్టీ మండల అధ్యక్షులు రఘుపతిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, ఫారెస్టు అధికారి సుమలత, పాండు, శేఖర్ పాల్గొన్నారు.



## ఆడకూతురు పెళ్లికి అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం

**రాజాపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండలంలోని కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన మంగలి రాజేశ్వర్ కూతురు శ్రావణి వివాహానికి రూ. 10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అందజేశారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవాధ్యక్షులు వెంకటయ్యగౌడ్, మాజీసర్పంచ్ గిరి, నర్సింలు, కరుణాకర్‌గౌడ్, కుమ్మరి మల్లేష్, బ్యాగరి వెంకటయ్య, పిట్టల రమేష్, చెక్కలరవికుమార్, చెక్కల రాఘవేందర్, శేఖర్‌గౌడ్, కుమ్మరి నర్సమ్మ, మంగలి నవీన్, మంగలి శ్రీను, భీమ్‌రాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మత్స్యసంఘం సర్టిఫికెట్ తీసుకున్న మత్స్యకారులు

**రాజాపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహబూబ్‌నగర్ ఎడి రాధా రోహిణి నుండి బుధవారం రాజాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు రిజిస్ట్రేషన సరిట్ఫికెట్‌ను తీసుకోవడం జరిగింది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్టిఫికెట్ తీసుకోవడం పట్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆఫీసర్ మహేశ్వర్‌రెడ్డి, రాజాపూర్ గ్రామ మత్స్య సంఘం సభ్యులు వనపర్తి సత్తయ్య, కావలి రామకృష్ణ, వనపర్తి నర్సింలు, సత్యనారాయణ, సురెందర్, మిల్క్ నర్సింహ, రాచమల్ల యాదగిరి పాల్గొని అధికారులను సన్మానించారు.



